



# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం | 30 | ఆగస్టు | 2023 | పేజీలు : 10


# శ్రీరామా.. మా బాధ కనుమా..?

- కనీస సౌకర్యాలు కరవైన అపర భద్రాద్రి
- అస్తవ్యస్తంగా రోడ్లు, కంపు కొడుతోన్న

అద్దె భవనాల్లోనే కాలం వెళ్లదీస్తున్న ప్రభుత్వ కార్యాలయాలు ...

ఇల్లందకుంట, ఆగస్టు 29 (మనం న్యూస్): ఉత్తర తెలంగాణలోనే అపర భద్రాద్రిగా పేరొందిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇల్లందకుంట శ్రీ సీతారామచం




ద్రస్వామి సమక్షంలోనే కనీస సౌకర్యాలు కరవై ప్రజలు తీవ్ర ఇబ్బందులనె దుర్కొంటున్నారు. సరైన రోడ్లు, డ్రైనేజీలు లేక నానా అవస్థల పాలవుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించి, పట్టణాన్ని అభివృద్ధి బాటన నడిపించాల్సిన ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సొంత భవనాలు లేక చాలీచాలని వసతుల మధ్య అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది. ఉన్న కార్యాలయాలకు అద్దె చెల్లించని పరిస్థితుల్లో ఆ భవన యజమానులు కార్యాలయాలకు తాళం వేసిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఇల్లందకుంట గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలు పక్కా భవనాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న విమర్శలున్నాయి. వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వస్తోన్న ప్రజలు కనీస సౌకర్యాలు లేకపోవడంతో రోడ్డు వెంట వేచి చూడాల్సి వస్తోంది. మండల కేంద్రంలోని ప్రధాన కార్యాలయాలైన తహసిల్దార్, మండల పరిషత్, వ్యవసాయ అధికారి, ఎంఆర్‌సి కార్యాలయంతో పాటు పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లో కొనసాగుతోండడం గమనార్హం. ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తూ, మంత్రిగా పలు శాఖలను నిర్వహించిన ఈటల రాజేందర్ సైతం మండలంలోని సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న అపవాదును ఎదుర్కొంటున్నారు. స్వయాన జిల్లా జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ సొంత ఇలాకాలో ఇలాంటి సమస్యలు విలయతాండవం చేస్తుండడం పట్ల ప్రజల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.




**ప్రయాణ ప్రాంగణం లేని ఏకైక మండల కేంద్రం:** కరీంనగర్ జిల్లాలోనే ప్రయాణ ప్రాంగణం లేని ఏకైక మండలకేంద్రం బహుశా ఇల్లందకుంట మాత్రమే. శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునేందుకు నిత్యం వందలాది మంది భక్తులు ఇతర ప్రాంతాల నుండి తరలివస్తుంటారు. ఇక్కడ ప్రయాణ ప్రాంగణం లేకపోవడంతో భక్తులకు నిలువ నీడ లేకుండాపోతోంది. బస్సుల కోసం రహదారిపై ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించింది.

2లో

## మానవ జీవితంలో క్రీడల పాత్ర ముఖ్యమైంది

కలెక్టర్ హేమంత్ సహదేవరావు



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



- ప్రతిరోజూ కనీసం అరగంట క్రీడల్లో పాల్గోనాలి
- క్రీడారంగంలోని ప్రతి ఒక్కరికి మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి
- 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

2లో

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో

# నిరుపేదలకు ఎంతో మేలు

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 29, (మనం న్యూస్): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని స్థానిక 11వ,12వ వార్డులలో మంగళవారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కులనులబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెడు తున్న సంక్షేమ పథకాలతో నిరుపేద ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందన్నారు. ఇలాంటి ఎన్నో ఆదర్శవంతమైన సంక్షేమ పథకాలతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు రుణపడి ఉండాలని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు కృతజ్ఞతగా బిఆర్ఎస్ పార్టీని రాబోయే శాసనసభ లోక్ సభ ఎన్నికల్లో అఖండ విజయంతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు.ఈ సందర్భంగా షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు చీర కనుము, పసుపు కుంకుమ స్వీట్ బాక్స్ లను కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు కానుకగా అందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు ఒగ్గు ఉమా రాజేశం, పాతూరి రాజిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు



గొల్లపల్లి బాలయ్య, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు పచ్చునూరి శ్రీనివాస్, వీరగోని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యన రవి, ఇతర బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆరేపల్లి మధు బిఆర్ఎస్ పార్టీలో చేరిక



సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరేపల్లి మధు మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా నూతనంగా బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆరేపల్లి మధు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి దాసరి మనోహర్‌రెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా పార్టీ బలోపేతానికి తన వంతు పాటుపడతానని ఆరేపల్లి మధు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు కమల దయాకర్,బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మాజీ వార్డు సభ్యులు ఆరేపల్లి ఇల్లారావు,యువ నాయకులు కలవల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత బిపి మధుమేహ నిర్ధారణ శిభిరం



సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గణేష్ ఉన్‌నగర్‌లో ఉదయం 7:30 గంటల నుండి 9:00 గంటల వరకు నిర్వహించిన ఉచిత బిపి,మధుమేహ నిర్ధారణ శిభిరానికి 320 జి జిల్లా అదనపు కార్యదర్శి లయన్ మోర భద్రేషం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభం చేశారు.శిభిరం 130 మందికి ఉచిత పరీక్షలు నిర్వహించిన అనంతరం మధుమేహం,బిపి నిర్ధారణ ఆయిన 20 మందికి వారు తీసుకోవాలసిన ఆహారపు అలవాట్లు, నియమాలు,తగిన శారీరక వ్యాయామం చేయాలని తెలుపుతూ వెంటనే ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా కో ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్,పూర్వ అధ్యక్షులు దీకొండ భూమేష్‌కుమార్,పిట్టల వెంకటేష్,కట్ల సంపత్,భవన సంపత్,భవన నిర్మాణ కూలీలు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో చట్టాల అవగాహన,రక్షా బంధన్ వేడుకలు



సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి తెలంగాణ మోడల్ స్కూల్లో సుల్తానాబాద్ ఎస్సై ఆధ్వర్యంలో బాలికల ఆత్మ రక్షణ చట్టాల గురించి,సైబర్ క్రైం విషయాలపై విద్యార్థినిలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వినిత రాఖీలు పంపిణీ చేసి రక్షా బంధన్ వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆరువ రఘునాథ్ మాట్లాడుతూ బాలికలకు ఆత్మ రక్షణకు చట్టాల పట్ల అవగాహన ఎంతో అవసరం ఉందని విద్యార్థినీ లకు తెలియజేసినందుకు ఎస్ఐ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినిత,పోలీస్ సిబ్బంది పాఠశాల సీనియర్ పిజిటి బిక్షం,ఉపాధ్యక్షులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణం. ..కమనీయం



వీణవంక-ఆగష్టు 29 (మనం న్యూస్): మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో వారి జన్మ నక్షత్రమైన శ్రవణం సందర్భంగా మంగళవారం ఆలయం నందు శ్రీవారికి ప్రత్యేక అభిషేకం ,అలంకరణ ఆలయ అర్చకులు సంతోష్‌చార్యులు ,నర్సింహచార్యులు నిర్వహించారు. అనంతరం రామోజు సత్యనారాయణ -శైలజ ,పాకాల లక్ష్మారెడ్డి -రమాదేవి, సింగరవేణి రాములు-పద్మ దంప తులు కల్యాణదాతలుగా వ్యవహరించగా అర్చకులు శ్రీవారి కల్యాణం భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన గాదె రమణారెడ్డి తో పాటు పలు గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## మానవ జీవితంలో క్రీడల పాత్ర ముఖ్యమైంది కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): మానవ జీవితంలో క్రీడల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జైలు నుండి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయని, విద్య, ఉద్యోగ అవకాశాలు సాధించడంలో ఎంతో దోహదపడతాయని అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతుందని, క్రీడల అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డిఎస్పీ శ్రీనివాస్, జిల్లా గిరిజన క్రీడాభివృద్ధి అధికారి మీనారెడ్డి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెద్దపల్లి,ఆగష్టు29(మనంప్రతినిధి)ఓటు ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థాని క ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన చలో మైదాన్ క్రీడా అవగామన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మేజర్ ధాన్యచంద్ 1926నుండి సుదీర్ఘకాలం జాతీయ హాకీ జట్టుకు నాయకత్వం వహించారని, 1928, 1932,1936 ఒలంపిక్ పోటీలలో తన అద్భుత ఆట తీరుతో దేశానికి 3సార్లు స్వర్ణ పతకం సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. మేజర్‌ధ్యాన్ చంద్ సరైన సౌకర్యాలు, వసతులు లేనప్పటికి ఒలంపిక్స్‌లో అద్భుత క్రీడా ప్రదర్శన కనబరిచి దేశానికి మంచిపేరు సాధించారని, దేశంలో అనేకమంది క్రీడాకారులకు మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనని మనమంతా నిరంతరం స్మరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి ప్రతిరోజు కనీసం అరగంట పాటు వ్యాయామం చేయడం, వివిధ క్రీడలు ఆడాలని ఆయన సూచించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టిసారించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, అవి శారీరకంగా, మానసికంగా మన ఎదుగుదలకు ఎంతగానో దోహదపడు తాయని అన్నారు. రాబోయే రోజులలో ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయని 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో ముందుగా జమీందారులకు, సంపన్ను లకు పరుషులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని, మహిళలకు ఓటు హక్కు కోసం అనేక పోరాటాలు చేసిన అనంతరం ఆదేశాలలో మహిళలకు, సామా న్యులకు ఓటు హక్కు లభించిందని, మన భారతదేశంలో స్వాతంత్ర్యం సాధించిన అనంతరం పురుషులతో పాటు మహిళలకు కుల మతాలు, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ఓటు హక్కు కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో పేరులేని వారు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికలలో తప్పనిసరి గా భాగస్వామ్యం కావాలని కలెక్టర్ కోరారు. అనంతరం చలో మైదాన్ కార్యక్రమంలో భాగంగా గాయత్రి డిగ్రీ,ఫీజీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు క్రికెట్, టగ్ ఆఫ్ వార్ క్రీడా పోటీలలో పాల్గొ న్నారు. విద్యార్థిని, విద్యార్థులను ఉత్సాహపరుస్తూ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు క్రికెట్,టగ్ క్రీడా పోటీలలో సరదాగా పాల్గొన్నారు. టగ్ ఆఫ్‌వార్ పోటీలో విజేతలుగా నిలిచిన బృందాలకు జిల్లా కలెక్టర్ బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో స్వీప్ ఆక్టివిటీస్ జిల్లా నోడల్ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి ఏ.సురేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, ఎస్.జి.ఎఫ్.సెక్రటరీ కె.శ్రీని వాస్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల

# హామీలను తుంగలో తొక్కిన పాలకులు

## టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 29, (మనం న్యూస్): కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని టిపిసిసి ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు సంగీతం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో బాయ్ బాయ్ కెసిఆర్.. అరాచక ప్రభుత్వంపై తిరగబడదాం.. అక్రమార్కులను తరిమి కొడదాం అనే పోస్ట్ కార్డ్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సత్యానారాయణ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అరాచక నిరంకుషత్వ పాలనను కొనసాగిస్తున్నాయని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తా అని అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఏవని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తా నని, పోడు భూములకు పట్టాలిస్తానని, దళితులకు మూడెకరాల భూమి,, నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానన్న మాట ఏమైందన్నారు. ఇంటికో ఉద్యోగం రాలేదని యువత భవిత మారలేదని, ఉచిత విద్య అటకెక్కి ఆరోగ్యం పడకేసిందన్నారు. తూతూ మంత్రంగా ఏడాది చివరిలో ఉద్యోగ నోటిఫికేషన్ వేసి జనాలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల మంది నిరుద్యోగులతో ఆటలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా నిత్యవసర వస్తువుల పై ధరలు పెంచి సామాన్యుని నడ్డి విరుస్తున్నాయన్నారు. మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టాలని అన్నారు. ఇచ్చిన హామీలను మరిచిపోయి ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు కాజేసి తెలంగాణ ప్రజల పై అప్పుల భారం మోపారన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వాలను తరిమి కొట్టి రామ రాజ్యాన్ని స్థాపించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్. కాంగ్రెస్ మహిళ విభాగం అధ్యక్షురాలు, కాముని వనిత, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, నాయకులు వెంగళ అశోక్, కాసర్ల రాజు, తాటికొండ శ్రీనివాస్, గాజుల సాగర్, రెడ్డిమల్ల భాను, ఆకెన సతీష్, జడల రాజు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఎబివిపి ఆధ్వర్యంలో ఘనంగా రక్షా బంధన్

ఇల్లంతకుంట, ఆగస్టు 29 ( మనం న్యూస్)ః అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల శాఖ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలంలోని పాఠశాలలు, కళాశాలల్లో రక్షా బంధన్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ అక్కెం నాగరాజు మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం అన్ని విద్యాలయాల్లో విద్యార్థులతో కలిసి రక్షా బంధన్ వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. నేను నీకు రక్ష.. నువ్వు నాకు రక్ష.. మనమిద్దరం దేశానికి, ధర్మానికి రక్షా అనే నినాదంతో రాఖీ పర్వదినాన్ని నిర్వహించుకున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో దేశ భక్తి పెంపోదించే లక్ష్యంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందుకు సాగుతోందని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి మండల కన్వీనర్ కూనబోయిన ప్రవీణ్, నాయకులు శివ ప్రసాద్, చందు, నవీన్, రాజు, ప్రశాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.


## కరీంనగర్ అసెంబ్లీ నియోజికవర్గఇంచార్జ్‌గా పడాల రాహుల్



కరీంనగర్,ఆగస్టు 29( మనం న్యూస్): రానున్న అసెంబ్లీ ఎన్నికలలో కరీంనగర్ అసెంబ్లీ లో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ జాతీయ నాయకత్వం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ నియోజికవర్గ వ్యవహారల ఇంఛార్జి గా, మరియు కో- ఇంచార్జీ గా రాష్ట్ర కార్యదర్శి పులీ కృష్ణ గారిని నియమించినట్లు మంగళవారం ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు.గతంలో రాజస్థాన్ లో జరిగిన నవసంకల్ప్ చింతన్ శిభిర్ ఉదయ్ పూర్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ నుండి యువకులకు 50% శాతం టికెట్ లు ఇస్తామని ప్రకటన చేశారు . యువజన కాంగ్రెస్ నుండి కూడా క్షేత్ర స్తాయినుండి పనిచేస్తున్న వారిని గుర్తించి నియోజకవర్గ భాద్యతలు అప్పజెప్పడం యువతకు పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు హర్షిస్తున్నారు.ఈ సంద్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఏఐసీసీ జాయింట్ సెక్రటరీఇంచార్జీ కృష్ణ అల్లవెరు , జాతీయ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్, జాతీయ కార్యదర్శులు సుర్బి ద్వివేది, ఖలీద్, రమ్మేష్ బాబు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివ సేన రెడ్డి , మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ,డీసీసీ అధ్యక్షులు సత్యనారా యణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## హమాలీలకు కాంగ్రెస్ అండ: డాక్టర్ రాజా రమేష్

### - కాంగ్రెస్‌లో చేరిన భీమారం మండల హమాలీ సంఘ నాయకులు



మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 29 (మనం న్యూస్)ః హమాలి కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీతోనే అందరికీ న్యాయం జరుగుతుందని చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా రమేష్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూర్ నియోజకవర్గంలోని భీమారం మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హామాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో నాయకులు రాజా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసే నీచపు రాజకీయాలు, అరాచక పాలన వల్లనే యువత, ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది అని, వచ్చే ఎన్నికల్లో చెన్నూర్ గడ్డ పైన కాంగ్రెస్ జెండా ఎగరవేయడాన్నే ఎజెండా గా పెట్టుకుని నియోజకవర్గ ప్రజలందరూ సైనికుల్లా పని చేయాలని కోరారు. ప్రజలను బానిసలుగా చూసే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ కు ఓటు హక్కు విలువ తెలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్ల వెంకటేశ్వర్లు, దుర్గం లాజర్, మంతేన సమ్మయ, జంగపెల్లి చంద్రయ్య, అనపర్తి రవీందర్, గొనే లింగుస్వామి, ఉల్లి రాజయ్య, కాల్వ శ్రీను, రాజేష్, రమేష్, బాపు, శ్రీను, సంతు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన విజయ్ కుమార్

వెల్గటూర్, ఆగస్టు 29 (మనం న్యూస్): ఎండపల్లి మండలం పాతగూడూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బోయిని మధు, బోయిని సతీష్ ల తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బిఎస్పీ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జి నక్క విజయ్ కుమార్ మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కుశునపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రాజ్ కుమార్, వెల్గటూర్ మండల అధ్యక్షులు బచ్చల స్వామి, ఎండపల్లి మండల అధ్యక్షులు తడగొండ కార్తిక్, గొల్లపల్లి మండల అధ్యక్షులు కల్లెపెల్లి తిరుపతి, పెగడపల్లి మండల అధ్యక్షులు గొడుగు నరేష్ యాదవ్, బుగ్గారం మండల అధ్యక్షులు గజ్జెల స్వామి, నాయకులు దబ్బేట సురేష్, బచ్చల శైలెందర్, సోషల్ మీడియా బచ్చల అంజి, బచ్చల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమె నేత్రాలు సజీవం



కరీంనగర్, ఆగస్టు 29 (మనం న్యూస్)ః స్థానిక కాపువాడకు చెందిన కరబత్తుల విజయ (72) గుండెపోటుతో మరణించగా ఆమె కుమారుడు సంపత్, కుమార్తె షీలా, అల్లుడు అజయ్ కుమార్ ఆమె నేత్రాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి అందించి మరొకరి కంటికి వెలుగును అందించారు. విజయ కళ్లను దానం చేసే విషయం ఇంజనీర్ కోలా అన్నారెడ్డి కి తెలుపగా ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బందిచే నేత్రాలను సేకరించి ఎల్వి ప్రసాద్ వైద్యశాలకు పంపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి కెవి.వేణు గోపాల్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, బొమ్మ రాధకృష్ణ, ఒంటెల రత్నాకర్, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల పై కేసు నమోదు



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 29 (మనం న్యూస్)ః పట్టణంలోని శ్రీ కాకతీయ హైస్కూల్ లో విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసిన పిడి ఎస్‌యు విద్యార్థి సంఘ నాయకుల పై కేసు నమోదు చేసినట్లు హుజు రాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం పిడిఎస్‌యు నాయకులు గడ్డం శ్రీకాంత్, కూతాడి రాణా ప్రతాప్, లోకిని శివ, అజయ్ లు పాఠశాలలో అక్రమంగా ప్రవేశించి తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేశారని ఈ విషయమై పాఠశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ధ్యాన్ చంద్ జయంతి దినోత్సవ వేడుకలు



శంకరపట్నం, ఆగస్టు 29( మనం న్యూస్): శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాటం వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి వేడుక సందర్భంగా నిర్వహిస్తామని ప్రతి ఒక్క క్రీడాకారుడు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో నైపుణ్యాలను కనబరిచి దేశ కీర్తి పతాకాలను ఎగురవేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్, శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం గ్రామపంచాయతీ పాలకవర్గ సిబ్బంది గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా పసుపుబొట్టు కార్యక్రమం



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 29 (మనం న్యూస్): కరీంనగర్ లోని శ్రీవైష్ణవ మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీవైష్ణవ మహిళలంతా కలిసి శ్రావణ మాసం పసుపుబొట్టు కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మ వారికి శ్రావణ మాసం ప్రత్యేక పూజలను భక్తిశ్రద్ధలతో జరుపుకొని, పసుపు బొట్టు తాంబూలంను వాయనాలుగా ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఐక్యవేదిక టీం పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం శ్రీవైష్ణవ మహిళా ఐక్యవేదిక ఫౌండర్ ప్రెసిడెంట్ శ్వేతా రఘురాం మాట్లాడుతూ శ్రావణ మాసంలో అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్దలతో పూజిస్తూ పసుపు బొట్టు తాంబూలం ఇచ్చుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందరూ ఒకే వేదిక పై వాయినాలు ఇచు కోవడం వల్ల స్నేహ భావం ఏర్పడుతుందని, ఇలా జరుపుకోవడం శుభప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు,
మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 29( మనం న్యూస్): స్థానిక పురాతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, పాటల, కథల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ఆనందరావు మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకటరామమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచీకరణ సందర్భంగా ఆంగ్ల భాషకు అధిక ప్రాధాన్యమిస్తూ తెలుగు భాష మృతి భాషగా మారే ప్రమాదముందన్నారు. అందరూ తెలుగుని అభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు అరుణ, స్వరూప, ఉపాధ్యాయులు రజిత, విద్య, సురేందర్, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సెస్‌లో అవినీతితో రైతులకు ఇబ్బందులు

### కేసనపల్లి సర్పంచ్ నరసయ్య



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 29 (మనం న్యూస్): సిరిసిల్ల సహకార విద్యుత్ సంస్థలో జరుగుతున్న అవినీతి, అక్రమాల వల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇల్లంతకుంట మండలం కేసనపల్లి గ్రామ సర్పంచ్ పోతురాజు నరసయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మంజూరైన 5 హెచ్పి మోటార్ కు 29 వేల రూపాయలతో కరెంటు స్తంభాలు వేసి, విద్యుత్ తీగలను అమర్చలేదని తెలిపారు. దీనివల్ల రెండు పంటలు నష్టపోతున్నామని ఎండికి విన్నవించుకున్నప్పటికి, పని జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిజిఆర్ఎస్ ఫోరం కోర్టు ఆదేశాలు జారీ చేసినా పని చేయడం లేదన్నారు. దీనిపై సెస్ చైర్మన్ ను సంప్రదించగా, సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## బిఆర్ఎస్ హయాంలోనే క్రీడల అభివృద్ధి

### కరీంనగర్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, ఆగస్టు 29 (మనం న్యూస్): కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడారంగ అభివృద్ధి జరుగుతోందని, క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. మంగళవారం నగరంలోని బిఆర్ అంబేడ్కర్ స్టేడియంలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఛలో మైదాన్ జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సునీల్‌రావుతో పాటు కలెక్టర్ బి.గోపి, సుడా చైర్మన్ జివి.రామకృష్ణ రావు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి సుబ్బరాయుడు, క్రీడా అధికారులు, క్రీడా సంఘాల బాధ్యులతో కలిసి భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సంధర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేశారు. పలువురు సైక్లింగ్ క్రీడా ప్రముఖులు, యోగా, స్విమ్మింగ్ క్రీడా ఖారులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం సునీల్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లో క్రీడలకు పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తుందన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం మెరుగు పడటమే కాకుండా, మానసికోల్లాసం కలుగుతుందని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం క్రీడాకారులకు సదవకాశాలను కల్పించడం జరుగుతుందని, పిల్లలు కేవలం చదువుపై మాత్రమే కాకుండా క్రిడల్లో కూడా ప్రతిభను కనబరచాలని తెలిపారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి మంచి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రతి ఏటా సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేసి వివిధ క్రీడా రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ రాజవీర్, క్రీడా సంఘాల బాధ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



లక్షెట్టిపేట్, ఆగష్టు 29(మనం న్యూస్ ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ఘనగా నిర్వహించారు. ఈ సందర్భఃగా ఆచార్య గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు ప్రత్యేక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా మాట్లాడుతూ ఆచార్య గిడుగు రామమూర్తి తెలుగు భాషకు చేసిన సేవలకు గుర్తుగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష మధురమైనదని విశాలమైన సాహిత్యం తెలుగు సొంతమన్నారు. తెలుగును అభ్యసించడం వలన వ్యక్తిత్వం మెరుగు పడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, వీడియో తయారీ పోటీలు ఏర్పాటు చేయగా బికాం మొదటి సంవత్సరం విద్యార్థి విజయ్, శైలజ, బికాం ద్వితీయ సంవత్సరంకు చెందిన సిద్దార్థలు బహుమతులు గెలుచుకున్నారు. వీరికి కళాశాల ఓజా చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యక్షులు డాక్టర్ గోలి శ్రీలత, అధ్యాపకులు డాక్టర్ తన్నీరు సురేష్, డాక్టర్ శ్రీధర హరీష్ కుమార్, కవిత, రాయలింగు, మల్లారెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి



మెట్‌పల్లి, ఆగస్టు 29 (మనం న్యూస్): మెట్‌పల్లి డివిజన్‌లోని రైతులు గత వారం రోజులుగా యూరియా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తక్షణమే సంబంధిత అధికారులు డివిజన్ వ్యాప్తంగా యూరియా కొరత లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు పంటలు వేసుకుని దాదాపు నెలరోజులు కావస్తుందని, ఈ సమయంలో వరి, మొక్కజొన్నకు అవసరమైన యూరియా సొసైటీల్లో, ప్రైవేట్ వ్యాపారుల దగ్గర లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచి, రైతులకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల ఆగ్రహానికి గురి కాక తప్పదని ఆయన హెచ్చరించారు.



## రిటైర్డ్ ఎంఇఒ మాధవరెడ్డి మృతి

### ఎంపిపికి పితృ యోగం

చిగురుమామిడి, ఆగస్టు 29 (మనం న్యూస్): ఎంపిపి కొత్త వినిత తండ్రి, రిటైర్డ్ డిఇవో ఇట్యాల మాధవ రెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఉపాధ్యాయునిగా చిగురుమామిడి, ఇందుర్తి తదితర గ్రామాల్లో కొన్ని సంవత్సరాలుగా విద్యను అందించి మండల విద్యాధికారిగా రిటైర్ అయిన ఆయన ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అనేక మంది తరలివచ్చి ఆయన మృతదేహంపై పుష్పగుచ్చాలనుంచి అంజలి ఘటించారు. మండలంలోని ప్రజా ప్రతినిధులతో పాటు బంధుమిత్రులు ఉపాధ్యాయులు, అధికారులు మాధవరెడ్డి పార్థివ దే హాన్ని సందర్శించి, సంతాపం వ్యక్తం చేశారు.

## పెన్షన్ పత్రాలను పంపిణీ చేసిన రసమయి





తిమ్మాపూర్, ఆగస్టు 29 (మనం న్యూస్): దివ్యాంగులకు మరో వెయ్యి రూపాయల పెన్షన్ పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన పెన్షన్ పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పంపిణీ చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పలువురు దివ్యాంగులకు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ దివ్యాంగుల పాలిట సీఎం కేసీఆర్ దేవుడని, పెన్షన్‌ను పెంచి దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఆత్మబంధువు అని కొనియాడారు. దివ్యాంగులకు నూతన పెన్షన్ తో పాటు గృహలక్ష్మి పథకం కింద ఇల్లు లేని వారికి ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షలు అందజేస్తామని, దివ్యాంగులకు అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కూడా కల్పిస్తామని, బీసీ బంధు, దళిత బంధు వంటి పథకాలను కూడా వర్తింప చేస్తామని తెలిపారు. ఈ పెన్షన్ ద్వారా తిమ్మాపూర్ మండలం దాదాపు 1300 మంది లబ్ధి పొందుతున్నారని, నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 10వేల మంది వరకు దివ్యాం గులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు ఇను కొండ జితేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, పార్టీ శ్రేణులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సెకండ్ ఏఎన్ఎంలను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### ఏఎన్ఎంల దీక్షకు జీవన్‌రెడ్డి సంఘీభావం

కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 29 (మనం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే మహిళలకు జవాబుదారితనంతో ఉండి అన్నీ తానై పని చేయడమే కాకుండా కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పని చేసిన ఏఎన్ఎంలను రెగ్యుల రైజ్ చేయకుండా వేధించడం భావ్యం కాదని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా సెకండ్ ఏఎన్ఎంలు నిర్వహిస్తోన్న దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి, సంఘీభావం తెలిపారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల ఉసురు పోసుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, కెసిఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం జరిగితే పదమూడు వేలు ఇస్తామని ఇవ్వకుండా పదిహేను వందల కేసీఆర్ కిట్టు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. చివరి అవకాశంగా వెంటనే ఈ ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, ఒకవేళ చేయలేక పోతే డిసెంబర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని మార్చి లోపల రెగ్యులరైజ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చొప్పదండి ఇంచార్జి మేడిపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు




## మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తి



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): జిల్లాలో ఇటీవల నిర్వహించిన మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియలో మిగిలిన షాపుల కేటాయింపు పూర్తి చేసినట్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి తో కలిసి దరఖాస్తుదారుల సమక్షంలో మిగిలిన మద్యం షాపుల కేటాయింపులో భాగంగా లక్కీ డ్రా పద్ధతిన లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్‌గా బాధ్యతలు స్వీకరించిన సురేంద్రబాబు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 29 (మనం న్యూస్): వేములవాడ సబ్ రిజిస్ట్రార్ గా మంగళవారం సురేంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఇంతియాజుద్దీన్ బదిలీపై హుస్నాబాద్ వెళ్లగా, సురేంద్రబాబును వేములవాడ సబ్ రిజిస్ట్రార్ గా నియమిస్తూ స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

### దళిత, గిరిజనుల అభ్యున్నతి కోసమే

## కాంగ్రెస్ డిక్లరేషన్

### మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు రజిత



ఇల్లందకుంట, ఆగస్టు 29 (మనం న్యూస్): దళిత, గిరిజనుల అభ్యున్నతి కోసమే చేవెళ్ల ప్రజాగర్జన సభలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించిందని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కోడం రజిత తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రూపొందించిన డిక్లరేషన్‌ను ప్రకటించిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత, గిరిజనులు బాగుపడతారన్నారు. సుపరిపాలన, సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో ప్రజలు మద్దతుగా నిలవాలని రజిత కోరారు.




## ఘనంగా రక్ష బంధన్ వేడుకలు




జగిత్యాల ప్రతినిధి, ఆగస్ట్ 29 (మనం న్యూస్): పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు, విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు ఆరు ఫీట్ ల రాఖీ ని ప్రదర్శించారు. దేశ సరిహద్దుల్లో దేశానికి రక్షణ గా ఉంటున్న సైనికుల వేషధారణ లో ఉన్న విద్యార్థులకు రాఖీలు కట్టిన విద్యార్థినులు సైనికులపై వారికి ఉన్న ప్రేమను చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించిన పత్తి శ్రీనివాస్

### అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన బిజెపి నాయకులు




రామకృష్ణాపూర్,ఆగష్టు 29 (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా ఎస్ సి మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ అధ్వర్యంలో క్యాతనపల్లి మున్సిపాలిటీలోని అంగడి బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత బంధు అమలు కోసం నిరసన దీక్ష కార్యక్రమం ఏర్పాటు చేయగా అనుమతి లేదంటూ పట్టణ ఎస్ఐ అశోక్ పలువురు బిజెపి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పత్తి శ్రీనివాస్ తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా పత్తి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు సొంత పార్టీ నాయకులకే అందుతుందని దళిత బంధు పూర్తిస్థాయిలో దళితులకు అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులందరికీ దళిత బంధు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే బిసి బంధు అర్హులైన బిసిలకు అందజేయాలని అన్నారు.ఈ కార్యక్రమం బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మాస్ సత్యనారాయణ,సీనియర్ నాయకులు టాకూర్ ధాన్సింగ్,జిల్లా నాయకులు ముద్దసాని శ్రీనివాస్, పట్టణ వైస్ ప్రెసిడెంట్స్ జంగిపెల్లి మల్లయ్య,వైద్య శ్రీనివాస్,టౌన్ కార్యదర్శి కందికట్ల వెంకటేష్,బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కుస్నోత్ సంతోష్ రామ్, ఓబిసి పట్టణ అధ్యక్షుడు వీరమల్ల పాలరాజయ్య, నాయకులు చిట్టవేణి హరీష్,క్రాంతి కుమార్,అజయ్,నర్సయ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భద్రతే.. మా బాధ్యత..: సిఐ కృష్ణ

లక్షెట్టిపేట్, ఆగష్టు 29 (మనం న్యూస్): మహిళల భద్రతే తమ ప్రధాన బాధ్యతని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.కృష్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజ్ లో 'మహిళల భద్రత.. పోలీసుల బాధ్యత' అనే అంశం పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే 100 నెంబర్ కు డయల్ చేయడం గానీ స్థానిక పోలీసులను సమాచారం గానీ ఇవ్వాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడవద్దని కోరారు. విద్యార్థులు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని తెలిపారు. ఎలాంటి సమస్య ఎదురైనా ఏమి తోచని పరిస్థితిలో చివరగా పోలీసులను సంప్రదిస్తే సొంత కుటుంబ సభ్యులలాగా తమ సహకారం అందిస్తామని సీఐ ఆవేదనతో తెలిపారు. మంచి పౌరులుగా రాణించాలంటే మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత గంజాయి, మద్యం లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థినులు సిఐ, ఎస్సై, ప్రిన్సిపాల్ లకు రాఖీలు కట్టి రక్ష బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె కిషన్ ఓజా, ఎస్సై ఎస్.లక్ష్మణ్, ఎఎస్సై రాజేందర్, అధ్యాపకులు, అధ్యాపకేతర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## పారమిత పాఠశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 29 (మనం న్యూస్): పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేజర్ ధ్యానచంద్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఎగురవేసి క్రీడా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర, జాతీయ క్రీడాకారులచే క్రీడా పరుగును నిర్వహించి క్రీడా జ్యోతిని వెలిగించారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన వివిధ క్రీడా విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు,వినోద్ రావు రాకేష్ , వి.యు.యం.ప్రసాద్, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రాము, రవీంద్రపాత్రో, హరిప్రియ, సరిత, ఉపాధ్యాయులు, పిఇటిలు పాల్గొన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### టిడిపి కో-ఆర్డినేటర్ హరీష్





హుజురాబాద్ రూరల్, ఆగస్టు 29 (మనం న్యూస్): ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని హుజురాబాద్ తెలుగుదేశం పార్టీ కో- ఆర్డినేటర్ అయిత హరీష్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ అంబెడ్కర్ చౌరస్తా నుండి ఆర్ డి ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, కేసీ క్యాంపులోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, అలవి కాని హామీ ఇవ్వడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల , పట్టణ అద్యక్షులు వర్దినేని లింగారావు, రామగిరి అంకూస్ , శివ కోటేశ్వరరావు, నాయకులు ప్రతాప రాజు, పల్లె మల్లారెడ్డి, ఆడెపు రవి, రూపురెడ్డి మల్లారెడ్డి, కామిని రాజేశం, మడిశెట్టి అశోక్, గుజ్జెటి నరేష్, కిషోర్, మోలుగురి అనిల్ కుమార్, మద్దాల శ్రీనివాస్, ఇమ్మడి దేవేందర్, శాడమాకి భిక్షపతి, శ్రీనివాస్, రొంటాల ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా

# టిడిపి నిరసన ర్యాలీ

కరీంనగర్, ఆగస్టు 29 (మనం న్యూస్): బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం చెందిందని పేర్కొంటూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ నుండి కరీంనగర్ కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వంచ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వివిధ సందర్భాలలో రైతులకు, నిరుద్యోగులకు, మహిళలకు, మైనార్టీలకు, దళితులకు, గిరిజనులకు తదితర ఇతర వర్గాలకు ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత విస్మరించిందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వం అధికారంలో ఉండటానికి వీలులేదని, వెంటనే గద్దె దిగి ప్రజలకు క్షమాపణ చెప్పాలని వంచ శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అతీగతీ లేదన్నారు. ఇంటి స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు ఇస్తామని ప్రకటించి, ఇప్పుడు గృహలక్ష్మి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవ ని, నిరుద్యోగ భృతి లేదని, ఐదు సంవత్సరాలు గడుస్తున్నా పూర్తిస్థాయిలో రుణమాఫీ లేదని పేర్కొన్నారు. కేసీఆర్ తొలిసారి కరీంనగర్ పర్యటనకు వచ్చిన సందర్భంలో కరీంనగర్ ను లండన్, డల్లాస్ లా తయారు చేస్తానని, నగరం రోడ్లన్నీ అద్దంలా చేస్తానని, ప్రభుత్వ ఆసుపత్రిని నిమ్స్ తరహాలో తీర్చిదిద్దుతామని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని వందల పడకల ఆసుపత్రిగా చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని, ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి కరీంనగర్ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ గంగాధర కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, గిరిజనులకు పోడు భూముల పట్టాలు, గిరిజన, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. కరీంనగర్ పట్టణానికి అనేక హామీలు ఇచ్చి ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు. ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలు ఇచ్చి గడిచిన తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కల్యాణపు ఆగయ్య, నాయకులు ఎర్రబెల్లి రవీందర్, తోట మనోహర్ పటేల్, సాయిల రాజ మల్లయ్య, ఎర్రవెల్లి వినీత్, మిట్టపల్లి శ్రీనివాస్, పార్లమెంట్ నాయకులు ఎలిమిళ్ళ కిషన్, బసాలత్ ఖాన్, తాటికొండ శేఖర్, సందబోయిన రాజేశం, సీనియర్ నాయకులు రొడ్డ శ్రీనివాస్,పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రొడ్డ శ్రీధర్, హయగ్రీవ చారి, మేకల రాజమల్లు, ఇట్టె మల్లేశం, మంగళారపు శ్రీనివాసరెడ్డి, గంగాధర శోభ, అనవేని రజిత, తుంగ బాబు, సాన రామేశ్వర రెడ్డి,కీర్తి శ్రీధర్, కల్లెపెల్లి లక్ష్మయ్య, పెండల బాలయ్య, ఎడెల్లి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు




హుజూరాబాద్ రూరల్, ఆగస్టు 29 (మనం న్యూస్): ప్రజాపిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సంస్థ కార్యాలయంలో బ్రహ్మకుమారి సవిత పలువురికి రాఖీలు కట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సోదర భావంతో మెదలాలనే సందేశాన్ని తెలియజేయడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమన్నారు. సంస్క ృతి, సంప్రదాయాలకు నిలయమైన మన దేశంలో ప్రతి పండుగ పరమాత్ముని అవతరణ, దివ్య కర్తవ్యాన్ని సూచిస్తుందన్నారు. రక్షణ అంటే విలువలను పెంపొందించుకోవడం, మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ జీవించడం అని పేర్కొన్నారు. అనంతరం బ్రహ్మ భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, బ్రహ్మకుమారీ హుజురాబాద్ కేంద్ర నిర్వాహకురాలు ప్రణీత, జమ్మికుంట కేంద్ర నిర్వహకురాలు నిర్మల, బీకె సునీల్, తాళ్లపల్లి రమేష్, కొలిపాక శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీనివాస్, ఈశ్వరయ్య, రాజయ్య, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర హోంగార్డ్ కమాండెంట్ మూర్తి



కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్):జిల్లా హోంగార్డు కార్యాలయాన్ని రాష్ట్ర హోంగార్డ్ కమాండెంట్ మూర్తి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హోం గార్డ్స్ డిఎస్పీ అరుణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మూర్తి మాట్లాడుతూ హోంగార్డ్‌లందరూ క్రమశిక్షణ తో, నిజాయితీతో, నిబద్ధతో ఎటువంటి రిమార్కులు లేకుండా డ్యూటీలు చేయాలన్నారు. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తోన్న హోంగార్డ్ ఆఫీసర్స్ విధులను జాగ్రత్తగా చేసుకోవాలన్నారు. జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ కార్యాలయంలో జిల్లాకు సంబంధించిన అన్ని యూనిట్ల రికార్డును తనిఖీ చేసిన ఆయన సిబ్బందిని అభినందించారు. అనంతరం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై కమాండెంట్ కి వినతిపత్రం ఇవ్వగా, దానికి సానుకూలంగా స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్పీ సురేష్ కుమార్‌ను కలిసిన ఆయన పలు విషయాలు చర్చించారు.

## కోరా జాన్సన్‌లో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

కరీంనగర్, ఆగస్టు 29 (మనంన్యూస్) హాకీ ప్లేయర్ ద్యాన్ చంద్ జయంతి సందర్భంగా నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో హ్యాండ్ బాల్, కబడ్డి, కో కో పోటీలు నిర్వహించారు. పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాం రెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డి ఒలింపిక్ ల్యాంప్‌ని వెలిగించి విద్యార్థులు పి.ఇ.టి దుర్గరాజు అధ్వర్యంలోపెరేడ్ నిర్వహించి హ్యాండ్ బాల్, కబడ్డీ ,కోకో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాంరెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో మానసిక శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయని గెలుపు ఓటమిలు అని కాకుండా పిల్లల్లో పోటి తత్వాన్ని పెంపొందిస్తాయని అన్ని రకాల ఆటల్లో విద్యార్థులు పాల్గొనాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనారు. దీనితో పాటు తెలుగు భాషాదినోత్సవంను కూడా నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యాసాలు, గేయాలు,పద్యాలతో అలరించారు. పాఠశాల యాజమాన్యం ఆట పాటలతో అలరించిన విద్యార్థులను అభినందించారు.



# మీకు మేము ఎల్లప్పుడు రక్ష అని పోలీస్ భరోసా

## పోలీస్ అధికారులకి రాఖీలు కట్టిన విద్యార్థినీలు



సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్,(డిఐజి) ఆదేశాల మేరకు మహిళల రక్షణ భద్రతకి పోలీస్ శాఖ ఎప్పుడు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని,అది మా బాధ్యత అని భరోసా కల్పిస్తూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌లోని గర్రెపల్లి గ్రామం,సాంబయ్యపల్లి గ్రామం భూపతిపూర్ గ్రామం,గట్టెపల్లి గ్రామం, కనుకుల గ్రామం,రేగాడి మద్దికుంటా గ్రామం తో పాటు నారాయణపూర్ గ్రామంలో గల అన్నీ జిల్లా పరిషత్ పాఠశాలలో,కళాశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల భద్రత -పోలీసుల బాధ్యత అనే అవగాహన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎస్సై ఏ.విజేందర్ మాట్లాడుతూ విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు,వేధింపులు ఉమెన్ సేఫ్టీ,షీ టీమ్స్ హాక్ ఐ యాప్,అభయ యాప్‌ల యొక్క ఉపయోగం గురించి తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలు,విద్యార్థినీల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ కు పాల్పడితే జరిమానాలతో పాటు జైలు శిక్ష తప్పద న్నారు. తాత్కాలిక అనందాల కోసం ప్రలోభాలకు,ఆకర్షణలకు గురై భవిష్యత్తు జీవితం నాశనం చేసుకోవద్దని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉద్యోగాలు సంపాదించుకోవాలని చదువు వలనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని విద్యార్థులకు వారు సూచించారు. అన్‌లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుట,తదితర అంశాలపై అవగాహణ కల్పించారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని,మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని,తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు,బంధువులకు,చుట్టూ ప్రక్కల వారికి,మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పై,రోడ్ సేఫ్టీలపై అవగాహనా ఉండాలని, తల్లిదండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని,రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని,వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. అదేవిధంగా పోలీస్ అధికారులకి విద్యార్థులు రాఖీలు కట్టారు.ఈ అవగాహన కార్యక్రమంలో సుల్తానాబాద్ ఎస్సై ఏ.విజేందర్,ఎస్సైలు వినతి,అశోక్‌రెడ్డి,కళాదర్ రెడ్డి,ఎఎస్ఐ యమ్ తిరుపతి,హెడ్ కాన్స్టేబుల్ తిరుపతిరావు,ఖలీల్‌తో పాటు పోలీస్ సిబ్బంది,పెద్ద సంఖ్యలో పలు కళాశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి లో కేంద్ర పరిశీలన బృందం పరిశీలన



సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండ లంలోని గర్రెపల్లి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖ సర్వే బృందం వచ్చి పరిశీలన చేపట్టారు. మంగళవారం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ తెలంగాణ రాష్ట్ర కార్యాలయం నుండి గర్రెపల్లి గ్రామాన్ని కేంద్ర ప్రభుత్వ దేశ స్థాయి అవార్డు కు నామినేటెడ్ చేపట్టడంలో గర్రెపల్లి గ్రామానికి సర్వే బృందం వచ్చి గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య వసతుల పరిశీలన కోసం ఐదు సంస్థలు గ్రామపంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల ప్రైమరీ హెల్ సెంటర్ అంగన్వాడీ సెంటర్ కామ్యూనిటీ టాయిలెట్లలో ఆడ మగవారికి ప్రత్యేక మరుగు దొడ్లను చెత్త బుట్టాలను,సామూహిక ఇంకుడు గుంతలను పరిశీలించి సంతృప్తి చెందారు. గృహ స్థాయిలో మరుగు దొడ్ల వాడకం ఇంటిలోనే తడి చెత్త పొడి వేరు చేసుకునే పద్ధతిని వాడిన నీటి నిర్వాహన తీరును గమనించారు.పిదప ఛాయా చిత్రాలను తీసుకున్నారు. 15 శాంపిల్ గృహాలను,గ్రామ పరిశుభ్రతను పరిశీలించుటకు కేంద్ర బృంద సభ్యులు టీమ్ లీడర్ కిషోర్ సునిల్‌గౌడ్ సందర్శించి గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య వసతులను ట్రాకర్ప సెగరిగేషన్ని షెడ్ డ్రైనేజీ చివరి ప్రదేశం చూసి సంతృప్తి చెందారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పరిస్థితి తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పొన్నమనేని బాలాజీరావు,సర్పంచ్‌ల మండల ఫోరమ్ అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్‌గౌడ్,బిఆర్ డిఓ పీడీ శ్రీధర్,ఎంపిడి ఓ శశికళ,ఎంపిటిసి పులి అనూష,ఉపసర్పంచ్ మధు,ఎంపివో ఫయాజ్ అలీ,సెక్రటరీ ప్రశాంత్,వార్డ్ సభ్యులు పసేడ్ల అనిల్,ముత్తునూరి శ్రావణి,కారోబార్ వెంకన్న,బిల్ కలెక్టర్ సందీప్,ఐకెపి ఏపిఓం గీత,ఈజీఎస్ రాజకుమార్,సిబ్బంది సిఎలు పాల్గొన్నారు.




## విధులు సక్రమంగా నిర్వహించండి - ఏపిఏ జిఎం

రామగిరి,ఆగస్టు 29 మనం న్యూస్ : గడిచిన ఆరునెలల్లో కనీసం 50 పనిదినాలు కూడా హాజరుకాని కార్మికులకు సిఎన్‌సి ఓ ఏ క్లబ్ నందు మంగళవారం కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ఆర్జీ-3 మరియు ఏపిఏ ఏరియాలో గైర్హాజరవుతున్న 106 మందిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్‌కు ఆహ్వానించారు. 46 మంది వారి కుటుంబ సభ్యులతో హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎందుకు గైర్హాజరు అవుతున్నారని ఆరా తీశారు. అనారోగ్య సమస్యలు ఉన్న వారు సంబంధిత డాక్టర్ వద్దకు వెళ్ళాలని,కార్మికులు గైరుహాజరు కారణంగా బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఏపిఏ జిఎం కె.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగన్నతులు పొందుతున్న వారిని ఆదర్శంగా తీసుకొని విధులకు సక్రమంగా హాజరుకావాలని సూచించారు. రాబోయే మూడు నెలల పాటు పర్యవేక్షిస్తామని,ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.రఘుపతి,టిబిజికేఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి టి.నాగేశ్వరరావు,హెచ్ఎంఎస్ ప్రతినిధి మధునయ్య, సిఐటియుసి ప్రతినిధి కొమురయ్య,బిఎంఎస్ ప్రతినిధి ప్రసాద్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరచారి,డివైపిఎం ఎం.రవీందర్‌రెడ్డి,డివైపి ఎంలు జి.శ్రీహరి, సునీల్, ప్రసాద్, హరీష్,సీనియర్ పిఓలు మతిన్ హుస్సేన్,మురళి,సంక్షేమ అధికారి సాయి కృష్ణ,పిట్ సెక్రెటరీ దాసరి మల్లేష్‌లతో పాటు ఇతర అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న రాఖీపండుగ

## బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్‌శర్మ



వీణవంక-ఆగష్టు 29 (మనం న్యూస్): ఈనెల 31న (గురువారం) శ్రావణపౌర్ణమిని పురస్కరించుకొని ప్రజలు ఆనందోత్సవాల మధ్య రాఖీపండుగను జరుపుకోవాలని ఆగమశాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ సువర్ణ శ్రీధర్‌శర్మ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యోదయ సమయమున ఏ తిథి ఉంటుందో ఆ రోజు ఆ తిథి క్రింద లెక్కగా పరిగణిస్తారని కావున గురువారం యజ్ఞోపవీతాలు మార్చుకోవడం ,రక్షాబంధన్ (రాఖీపండుగ)ను జరుపుకోవచ్చని, ఇందులో ఎలాంటి సందేహాలకు తావులేదని అన్నారు.



## తొగర్రాయిలో మెడికల్ క్యాంపు

సుల్తానాబాద్,ఆగస్టు 29 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో మెడికల్ క్యాంపు గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సృజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వైద్యశిబిరం ను గ్రామ సర్పంచ్ కరక తిరుమల - శంకర్‌రెడ్డి ప్రారంభించి మందులు పంపిణీ చేపట్టారు. ఈ వైద్య శిబిరం లో ఉప ఎంపిపి కోట స్వప్న-రామిరెడ్డి,ఉపసర్పంచ్ నేదురు శ్రీనివాస్,వార్డు మెంబర్స్ పాల్గొన్నారు. శిబిరంలో 114 మందికి బిపి,షుగర్,మలేరియా మొదలుగురక్త పరీక్షలు నిర్వాయించి అవసరం అయినా వారికి మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపు లో వైద్య బృందం పరహా మక్నూన్ సింధూజ,గ్రామపంచాయతీ కార్యదర్శి రవి,సూపర్ వైజర్ వెంకటరెడ్డి,విజయలక్ష్మి,ఎంఎల్‌హెచ్ పి.రవళి,ఏఎన్ఎం పద్మ,ఆశాలు స్వప్న,భూలక్ష్మి,సంధ్య పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా తెలుగు భాష, జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు



రామగిరి,ఆగస్టు 29 మనం న్యూస్ : రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో తెలుగు వాడుక భాసా పితామహుడు గిడుగు.వెంటక రామమూర్తి జన్మదినోత్సవ సందర్భంగా తెలుగు భాష దినోత్సవంను మేజర్ ధ్యాన్ చంద్ జన్మ దినోత్సవ సందర్భంగా జాతీయ క్రీడ దినోత్సవంను ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులకి క్విజ్ పోటీలు,ఉపన్యాస పోటీలు,పాటలు పోటీలు నిర్వహించి,విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్,డై రెక్టర్‌లు శ్రీధర్‌బాబు,అనిల్ కుమార్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

### : కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ దీపక్ తివారి లకు బ్రహ్మకుమారిలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళుతోందన్నారు. ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# మనం నిజామాబాద్ కామారెడ్డి



## జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



నిజామాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్)ః నిజామాబాద్ నగరం లోని భూమా రెడ్డి కన్వెన్షన్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యే లు గణేష్ బిగాల, బాజిరెడ్డి గోవర్ధన్ లతో కలిసి జాబ్ మేళాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ జాబ్ మేళా లను యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐటి హబ్ లో ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహించినపుడు 280 మందికి ఆఫర్ లెటర్ లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. జాబ్ మేళా లు నిరంతర ప్రక్రియ అని ఇది ఆరంభం మాత్రమే అని అన్నారు. 41 కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయని, ఉద్యోగం రాని వారు నిరుత్సాహ పడకుండా మరోసారి ప్రయత్నం చేసి కొలువు సాధించాలని సూచించారు. ఉద్యోగానికి ఎంపికయిన యువతకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్,ఐడి సిఎంఎస్ చైర్మన్ శ్రీ సాంబారి మోహన్, నుడా చైర్మన్ శ్రీ ఈగ సంజీవరెడ్డి, టాస్క్ ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద ఫ్లెక్సీలను తొలగించాలని బిజెపి ధర్నా



ఆర్మూర్, ఆగస్టు 29 (మనం న్యూస్ )ః స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొంటూ బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి పార్టీ టికెట్ ప్రకటించిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఇష్టారాజ్యంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని, వీటిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎలాంటి రాజకీయ పార్టీల జెండాలు కట్టరాదని దళిత ఐక్య సంఘటన తీర్మాణం చేసినప్పటికీ బిఆర్ఎస్ నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఫ్లెక్సీలు, పార్టీ జెండాలను ఏర్పాటు చేయడం సరికాదన్నారు. వాటిని తొలగింపచేయాలని మెమోరండం ఇచ్చినప్పటికీ స్పందించని కమిషనర్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉదయ్, అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతన శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల బాలు, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, విజయానంద్, కిరణ్, పల్లె శ్రీను, దొండీ ప్రకాష్, భరత్ చరణ్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజోపయోగ పనులను సకాలంలో పూర్తి చేయించాలి




## ఎంపి అర్వింద్

నిజామాబాద్, ప్రతినిధి ఆగస్టు 29 (మనంన్యూస్): ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని, పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ(దిశా) సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఎజెండా అంశాల వారీగా సమావేశంలో చర్చించారు. ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణాలు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, కంపా నిధులతో చేపట్టిన పనులు, ట్రిపుల్ ఆర్ పథకం కింద చెరువుల ఆయకట్టు స్థిరీకరణ, మరమ్మతులు, జాతీయ ఆరోగ్య మిషన్, ఫసల్ బీమా, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వనిధి, రూర్బన్, ముద్ర రుణాల పంపిణీ, విద్యాభివృద్ధి తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఆయా పథకాల కింద కేంద్ర నిధులతో వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో తాత్సారం జరుగుతోందని అన్నారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి వద్ద అప్రోచ్ రోడ్ నిర్మాణంతో పాటు ఆయాచోట్ల ఆర్ఓబి నిర్మాణ పనులు ఎందుకు మందకొడిగా కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులను వివరణ కోరారు. ఇప్పటికే గడువు ముగిసినా పనులు కొలిక్కి రాలేకపోతున్నాయని అన్నారు. నిర్దిష్ట గడువులోపు పనులను పూర్తి చేయడంలో విఫలమవుతున్న కాంట్రాక్టర్లపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అడవిమామిడిపల్లి ఆర్వోబి, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను అక్టోబర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. అలాగే, మామిడిపల్లి, బోధన్, ఆర్మూర్ ఆర్.ఓ.బీ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. సకాలంలో పనులు పూర్తయి ప్రజలకు వసతులు అందుబాటులోకి వచ్చినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఆయా పనులు ఏ దశల్లో కొనసాగుతున్నాయి, వెచ్చించిన నిధుల వివరాలను తెలుపుతూ సమగ్ర నివేదికలు తనకు సమర్పించాలని ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వ్యవసాయ, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలను మెరుగుపర్చి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులకు హితవు పలికారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరయ్యిందా అని ఎం.పీ ఆరా తీశారు. దీనిపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ వివరణ ఇస్తూ, గతేడాది ప్రకృతి వైపరీత్యాలతో పంటలు కోల్పోయిన వారికి పరిహారం మంజూరయ్యిందని, ఈ ఏడాది పంటలు నష్టపోయిన వారి జాబితాను ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన చోట లబ్దిదారులను ఎంపిక చేసి త్వరితగతిన ఇళ్లను కేటాయించాలని ఎం.పీ సూచించగా, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 42 వేల దరఖాస్తులు రాగా, క్షేత్ర స్థాయి పరిశీలన జరిపించి అందులో 30 వేల మంది వరకు అర్హులు ఉన్నారని గుర్తించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. గృహలక్ష్మి పథకానికి చివరి గడువు అంటూ ఏమీ లేదని, నిరంతరం ఈ ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జతపర్చని వారి నుండి సైతం దరఖాస్తులు సవీకరించడం జరిగిందని సభ్యులకు వివరించారు. కాగా, ప్రభుత్వ బడులలో విద్యార్థులకు మధ్యాన్న భోజనంలో గుడ్డు అందించడం లేదని సభ్యులు సమావేశంలో ఫిర్యాదు చేయగా, విచారణ జరిపించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలవుతున్న కార్యక్రమాలకు సంబంధించి శిలాఫలకాలపై ఆ వివరాలను పొందుపర్చడం లేదని పలువురు సభ్యులు సమావేశంలో ఆక్షేపణ తెలిపారు. దీనిపై ఎంపి స్పందిస్తూ, తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ నిధుల వివరాలను పొందుపర్చాలని అధికారులకు సూచించారు. 2016 నుండి ఇప్పటివరకు జిల్లాలో ముద్ర లోన్స్ కింద 1,58,694 మందికి 2264.88 కోట్ల రూపాయల రుణాలు అందించడం జరిగిందని లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ తెలుపగా, ముద్ర రుణాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఎంపి సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చిత్రామిశ్రా, యాదిరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, డీ ఎఫ్ ఓ వికాస్ మీనా, డీ ఆర్ డీ ఓ చందర్, వివిధ శాఖల అధికారులు, దిశా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ కవిత

నిజామాబాద్ ఆగస్టు 29 (మనం న్యూస్)ః స్థానిక ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్యేలు బీగాల గణేష్, గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌లతో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మానవత్వానికి నిదర్శనంగా ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ సభ్యులు సేవలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఇందూరు యువత స్వచ్ఛంధ సంస్థ ఇప్పటివరకు 78 కి పైగా అనాథ శవాలకు అంతక్రియలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూలీలకు, యాచకులకు భోజనం అందిస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, డాక్టర్ ప్రతిమ రాజ్, బిఆర్ఎస్ నాయకులు, ఇందూరు యువత సభ్యులు పాల్గొన్నారు.



## చేనేతపై బ్రిటిష్ వాళ్లు కూడా వేయని పన్నులు..

# మోడీ ప్రభుత్వం విధిస్తోంది

### పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో కల్వకుంట్ల కవిత



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 29 (మనం న్యూస్): చేనేత పై బ్రిటిష్ వాళ్లు కూడా విధించని పన్నులు మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలుచేస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దీన్ని బట్టి ఏ పార్టీ ఆలోచన విధానం ఏమిటో చేనేతలు ఆలోచించాలని కోరారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తాతో కలిసి కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పద్మశాలీలతో ఆత్మీయ బంధాన్ని పెంపొందించుకునే క్రమంలో తెలంగాణ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతూ వచ్చామని తెలిపారు. 52 తర్ప సంఘాలకు ఇప్పటికే ఇచ్చిన నిధులు కాకుండా మరిన్ని నిధులు ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యే బిగాల గణేష్ విజ్ఞప్తి చేశారని, దాంతో 52 తర్ప సంఘాల భవనాల నిర్మాణాలకు తన ఎమ్మెల్సీ నిధుల నుంచి కోటి రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పథకాలు అందేలా కుల సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘాల పనితీరుపై కూడా పునరాలోచన చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాకముందు పద్మశాలలీల కులవృత్తి ప్రమాదంతో ఉండేదని, ఆ సామాజికవర్గానికి చెందిన వారికి ఎక్కువ భూములు కూడా లేవని చెప్పారు. దాంతో బాగా చదువుకొని చాలా మంది డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా ఆయా వృత్తుల్లో స్థిరపడ్డారని, కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనేక మంది పద్మశాలీలు పేదరికంలో ఉండడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పద్మశాలీలు వ్యాపారంలో కూడా ఉన్నారని, వ్యాపారానికి శాంతి భద్రతలు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసునని అన్నారు. శాంతి భద్రతలను పుష్కలంగా ఇస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ అని వస్పష్టం చేశారు. 60 ఏళ్లలో ఏదో ఒక కొట్లాట ఏదో లొల్లి ఉండేదని, కానీ గత పదేళ్ల కాలంలో ఎటువంటి చిన్న గొడవ కూడా లేకుండా శాంతి భద్రతలను సమర్ధవంతంగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. బట్టల వ్యాపారస్తులకు అనేక ప్రోత్సాహకాలు కెసిఆర్ ప్రభుత్వం ఇస్తుందని, 24 గంటల నిరంతర విద్యుత్తు ఇస్తుండడం వల్ల బట్టల దుకాణాల్లో డీజిల్ కంపు లేదని వివరించారు. గత ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను కుదేలు చేశాయని విమర్శించారు. బీడీ కార్మికులకే కాకుండా టేకేదారులకు కూడా పెన్షన్ అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందని తేల్చి చెప్పారు. మూడో సారి అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తకు తమ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిందని, త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆయనకు అండగా నిలబడి ఆశీర్వదించి మరోసారి శాసన సభకు పంపించాలని కవిత విజ్ఞప్తి చేశారు.

# భరత మాత ముద్దు బిడ్డ ధ్యాన్ చంద్

### జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు

నిజామాబాద్, ఆగస్టు 29 (మనం న్యూస్): భరత మాత ముద్దుబిడ్డ ధ్యాన్ చంద్ దేశభక్తి మనందరికీ అనుసరణీయమని జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావు అన్నారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర, జిల్లా యువజన, క్రీడా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన క్రీడా పోటీలలో యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విఠల్ రావు మాట్లాడు తూ ద్యాన్ చంద్ ఆట తీరు చూసి ముగ్దులైన ఆనాటి జపాన్ ప్రధాని హిట్లర్ అతనికి జపాన్ పౌరసత్వం తో పాటు జపాన్ హాకీ జట్టు కెప్టెన్ గా బాధ్యతను ఇస్తానని అడిగినా తన దేశం కోసమే ఆడుతాను తప్ప మరో దేశం కోసం ఆడనని తేల్చి చెప్పిన ధ్యాన్ చంద్ మనందరికీ ఆదర్శమన్నారు. క్రీడా దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్న నెహ్రూ యువ కేంద్ర,జిల్లా క్రీడా శాఖ అధికారులను అభినందించారు. నుడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల కోసం ఎంతటి పోరాటానికైనా ,క్రీడా మైదానాలను కాపాడుకోవడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమన్నారు. ఈ సందర్భంగా మొదట కలెక్టర్ గ్రౌండ్ లో హాకీ పోటీలు జరిగాయి, హాకీ లో మొత్తం 6 జట్లు పాల్గొన్నాయి, మొత్తం క్రీడల్లో 128 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్,స్థానిక కార్పొరేటర్ వెల్డింగ్ నారాయణ క్రీడలను ప్రారంభించారు. పోటీల అనంతరం విజేతలకు జిల్లా పరిషత్ చైర్మన్, నుడా చైర్మన్ ,జిల్లా అధికారుల చేతుల మీదుగా బహుమతులు,సర్టిఫికెట్ లు అం దించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, జిల్లా క్రీడా అధికారి ముత్తన్న, హాకీ అసోసియేషన్ కార్యదర్శి రమణ,కోశాధికారి సురేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.




### ఘనంగా ఎమ్మెల్యే సతీమణి జన్మదిన వేడుకలు



బోధన్, ఆగస్టు 29 (మనం న్యూస్): బోధన్ ఎమ్మెల్యే సతీమణి ఆయేషా ఫాతిమా జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఆయేషా ఫాతిమా జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా బోధన్ ఆర్టీసీ డిపో కార్మికులకు ఫాతిమా వాటర్ కూలర్ ను అందచేశారు. అనంతరం ఆర్టీసీ కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఏం శ్రీనివాస్ హరిప్రసాద్, హెడ్ గార్డు విజయ్, నాయకులు రవిందర్ యాదవ్ ,వెంకటేశ్వర దేశాయ్ ,రవిశంకర్ గౌడ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

